బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు

ప్రకాశంనగర్: బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామచంద్రరావు అన్నారు. శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో బ్యాంకింగ్ రంగంపై సదస్సు జరిగింది. కళాశాల ఆర్జేడీ సి.కృష్ణ పాల్గొన్నారు.

సిమ్‌లు అప్‌గ్రేడ్ చేసుకోవాలి

ప్రకాశంనగర్: బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 2జీ, 3జీ స్థానంలో ఉన్న సెల్‌ఫోన్ సిమ్‌లను 4జీ సిమ్‌గా అప్‌గ్రేడ్ చేసుకోవాలని సంస్థ జనరల్ మేనేజర్ పలివెల రాజు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు వారి దగ్గరలో ఉన్న ఫ్రాంచైజీ, ఓసీఎస్, సీఎస్‌సీలు, రిటెయిలర్ వద్ద అప్‌గ్రేడ్ చేసుకోవాలని కోరారు. ఈ సిమ్‌లు ఉచితంగా అందిస్తున్నామన్నారు.

శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం
అయినవిల్లి గ్రామం & మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఇ-టెండర్/సీల్డ్ టెండర్/బహిరంగ వేలం ప్రకటన (2వ పిలుపు)

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం & గ్రామం, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం నకు భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొని తీసుకొని వెళ్ళు లైసెన్సు హక్కు నకు ది.16.11.2023 నుండి ది.15.11.2024 వరకు 1 సంవత్సరము కాలపరిమితికి ది.28/07/2023 శుక్రవారం ఉ.గం.10.00లకు దేవస్థానం కార్యాలయం, అయినవిల్లి వద్ద దేవదాయ శాఖ అధికారులు సమక్షములో నిర్వహించుటకు ఇ-టెండర్/సీల్డ్ టెండర్/బహిరంగ వేలంపాట కోరడమైనది. ఇ-టెండర్ దాఖలు చేసుకొనుటకు http://tender.apeprocurement.gov.in లాగిన్ అయి A.P.Endowments Department నందు Circle : Sri Vighneswara Swamy Temple, Inavilli నుండి టెండర్ షెడ్యూల్స్ పొందవచ్చును.

టెండర్ వివరములు	ధరావత్తు	పాట వివరములు
శ్రీ స్వామి వారికి భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొని తీసుకొని వెళ్ళు లైసెన్సు హక్కు నకు ది.16.11.2023 నుండి ది.15.11.2024 వరకు (1 సంవత్సరము)	2,00,000/-	బహిరంగ వేలం : ది. 28/07/2023 ఉదయం గం.11.15 లకు సీల్డ్ టెండర్ దాఖలు : ది.28/07/2023 ఉదయం గం.10.45 లకు సీల్డ్ టెండర్ తెరచు సమయం : ది.28/07/2023 ఉదయం గం.11.30 లకు ఇ-టెండర్ : ది.21.07.2023 నుండి ప్రారంభం ఇ-టెండర్ ఆఖరు తేది : ది.28.07.2023 ఉదయం 10.30 ల వరకు ఇ-టెండర్ తెరచు సమయం: ది.28.07.2023 మధ్యాహ్నం 12.00లకు

ముఖ్యషరతులు: 1) ధరావత్తు (Tender Deposit) The Executive officer, Sri Vighneswara Swamy Temple, Ainavilli పేరున ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి D.D. తీసి జతపర్చవలెను. 2) టెండర్ షెడ్యూల్ ది.06.07.2023 నుండి ది.21.07.2023 వరకు దేవస్థాన కార్యాలయం పనివేయువేళలో రూ.500/-లు చెల్లించి పొందగలరు. 3) పూర్తి షరతులు కార్యాలయం నందు పొందవలెను. వివరములకు 9490225812/9491007474 4) ఇ-టెండర్ నందు పాల్గొనే టెండరుదారులు దరఖాస్తు ధర రూ.500/- మరియు ధరావత్తు Online ద్వారా చెల్లించవచ్చును. ఇట్టి టెండరుదారులు సదరు లోపుతో బహిరంగ వేలం నందు పాల్గొనవచ్చును.

తేది: 21.07.2023
స్థలం: అయినవిల్లి
నంబూరి వెంకటరమణరాజు, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి
శ్రీ ముదునూరి సత్యనారాయణరాజు, కార్యనిర్వహణాధికారి

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- ఎంపీ భరత్‌రామ్, కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి
- 48వ డివిజన్‌లో గడప గడపకూ..


లబ్ధిదారుకు రేషన్‌కార్డు అందజేస్తున్న ఎంపీ భరత్‌రామ్, పార్టీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎంపీ మార్గాని భరత్‌రామ్, పార్టీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక 48వ వార్డులోని లాలాచెరువు, క్వారీ మార్కెట్ రోడ్డు, బర్మా కాలనీలో ఆ వార్డు ఇన్‌చార్జి అజ్జరపు వాసు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎంపీ భరత్‌రామ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నను తిరిగి గెలిపించాలని కోరారు. ఏ సమస్య వచ్చినా నేరుగా తన కార్యాలయానికి వచ్చి చెబితే తప్పకుండా న్యాయం చేస్తానని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ఓ మహిళకు రేషన్ కార్డును ఎంపీ భరత్‌రామ్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. సిటీ మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, నగర బీసీ సెల్ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, నాయకులు బర్రే కొండబాబు, అరిగెల బాబు, ఎలక్ట్రికల్ ఏఈ డి.రవికుమార్, ఆర్ఎంసీ ఏఈ షర్మిల పాల్గొన్నారు.

920 కిలోల గంజాయి స్వాధీనం


గంజాయిని రవాణా చేస్తున్న కంటైనర్

గోపాలపురం: గంజాయి లోడుతో వెళ్తున్న కంటైనర్‌ను స్వాధీనం చేసుకున్నట్టు గోపాలపురం ఎస్సై కొరివి రామకృష్ణ శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. దేవరపల్లి సీఐ ఎ.శ్రీనివాసరావు శుక్రవారం సాయంత్రం గోపాలపురం నుంచి దేవరపల్లి వెళ్తున్నారు. గోపాలపురం శివారు పొగాకు బోర్డు వద్దకు వచ్చేసరికి ఆయన వాహనాన్ని చూసిన కంటైనర్ డ్రైవర్ ఆ వాహనాన్ని రోడ్డు పక్కన వదిలిపెట్టి పరారయ్యాడు. దీంతో అనుమానం వచ్చిన సీఐ శ్రీనివాసరావు ఆ కంటైనర్‌ను పరిశీలించగా అందులో 920 కేజీల గంజాయి ఉన్నట్టు గుర్తించారు. కంటైనర్ రాజమహేంద్రవరం మీదుగా హైదరాబాద్ వెళ్తోంది. గంజాయిని, కంటైనర్‌ను స్వాధీనం చేసుకుని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

సమాజానికి సేవలే మార్గదర్శకం


సంగీత గురువును సత్కరిస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి, ఆకుల వీర్రాజు, రౌతు సూర్యప్రకాశరావు, పంతం కొండలరావు

- ఎంపీ మార్గాని భరత్‌రామ్
- పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం

రాజమహేంద్రవరం సిటీ: పంతం కొండలరావు చేస్తున్న సేవా కార్యక్రమాలు నేటి సమాజానికి మార్గదర్శకమని ఎంపీ మార్గాని భరత్‌రామ్ కొనియాడారు. శనివారం స్థానిక హోటల్ ఆనంద్ రీజెన్సీలో పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దైవ సంకల్పంతో పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అద్భుతమన్నారు. కార్తిక కోటి దీపోత్సవం, 650 మంది చిన్నారులను చదివించడం తదితర కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ ట్రస్టు ద్వారా నిర్విరామంగా సేవలు అందిస్తున్న కొండలరావు అభినందనీయులని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ మూగజీవాలకు చేస్తున్న సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ 11 ఏళ్లుగా నిరంతరాయంగా సేవలు అందించడం అనిర్వచనీయమన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, విద్యారత్న టీకే విశ్వేశ్వరరెడ్డి, నక్కా శ్రీనగేష్ మాట్లాడారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ గంగిరెడ్డి మాట్లాడుతూ కొండలరావు తన శిష్యుడని చెప్పుకోవడానికి గర్విస్తున్నానన్నారు. చల్లా శంకరావు మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో అన్ని కాలాల్లో పేదల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అద్భుతమైన విషయమన్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ నందూరి రమణ, సాధనాల సురేష్, ఆర్యాపురం అర్బన్ బ్యాంకు పూర్వ అధ్యక్షులు తొక్కుల రామాంజనేయులు, రామలింగయ్య, విద్యాశాఖ విశ్రాంత అధికారి గంటా సత్యనారాయణ మృతికి సంతాపంగా మౌనం పాటించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ నగర అధ్యక్షుడు తోట సుబ్బారావు, పలువురు డాక్టర్లు, న్యాయవాదులు, సేవాసంస్థల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ VEDA Educational Consultancy: For B.E / B.Tech / B.Pharm / Pharm - D / B.B. A+ M.B.A / M.S Food Science, M.BA / M.Sc / M.A. / Ph.D Seats in AU Campus / Universities / Colleges. Ph: 93475 62708 [V-794575]

■ నిమ్రా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్ నందు DMLT/DECG/DCARDIO/DRGA/DOA/ DOM /DANS /DREST /DMST. 2 సం.ల కోర్సులకు ఈ సం. నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. Q: Inter Pass & ఒకేషనల్ కోర్సులు SC, ST, BC & మైనార్టీ వారికి జగనన్న విద్యాదీవెన ద్వారా ఉచిత విద్య. ✆ 90103 49334, 94412 50210 [B-190710]

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discont.) Exam in August. ✆ : 73383 76874 [R-56]

DISTANCE EDUCATION

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, BLI.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్: 99494 82757, 98495 82043 [V-2014]

Real Estate

■ తక్కువ ధరలో ఇల్లు, స్థలాలు DTCP & RUDA అప్రూవల్ మరియు Flats RJY పరిసర ప్రాంతాలలో హౌసింగ్ లోన్ సదుపాయంతో కలవు. ఫోన్: 83418 54747, 96663 79497 [V-6199]

■ రాజమండ్రిలో ప్రముఖ విద్యాసంస్థకు బొమ్మూరు, వేమగిరి, కాతేరు, దివాన్‌చెరువు ఏరియాల్లో 3 ఎకరాలు వారి స్థలములోనే 1,00,000 Sft గల బిల్డింగ్ కట్టి ఇవ్వదలచిన వారు సంప్రదించండి. ✆ : 93913 31643 [R-6020]

REAL ESTATE WANTED

■ రాజమండ్రి, బొమ్మూరు, వేమగిరి, కాతేరు, దివాన్ చెరువు పరిసర ప్రాంతాల్లో 2 నుండి 5 ఎకరాల్లో పొలం లేక స్థలం అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ : 93913 31643 [R-6021]

GODOWN FOR SALE

■ కాకినాడలో 30 సెంట్లు (1450 చ॥గ॥)లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥ గ॥లు) నెలకు లక్షకు పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకం. 2000 వేల నోట్లు అయితే తీసుకోబడును ✆ : 99493 43008 [R-99]

FLAT FOR SALE

■ *** కాకినాడలో మెగా గేటెడ్ కమ్యూనిటీలో Sft. 3,800/-లుకే 1,2,3,4 BHK Flats. 80% బ్యాంక్‌లోన్. ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 95152 55355; 99484 68074 [R-1199301]

■ రాజమండ్రిలో 5 ఎకరాల లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్‌లో ఎమినిటీస్, క్లబ్ హౌస్, కార్‌పార్కింగ్ ఫ్రీ ఆఫర్‌తో FLATS అమ్మకం. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 81436 58554, 99519 53333 [R-6018]

■ 3BHK Flat 1050Sft. 4th Floor, West Facing available for rent in Rohini Sadan, Valasapakala. Ph: 9989663635 [HA-17270]

■ రాజమండ్రి జె.ఎన్.రోడ్డు AKC కాలేజ్ రోడ్‌లో సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కొత్త అపార్ట్‌మెంట్‌లో 3000 Sft, E/F, 4 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. సంప్ర : 98482 72317 [V-2017]

■ కాకినాడ, గాంధీనగర్ మాధవరావు వీధిలో (పాత పోస్టాఫీసు వీధి) A.M.స్వామి ప్యారడైజ్ ఫామ్స్ అపార్టుమెంటు నందు 3 BHK 1800 Sft. & 1856 Sft. ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ (ఫ్లోర్‌కు 2 మాత్రమే) కారు పార్కింగ్‌తో అమ్మకము. Ready to Occupy. 94401 77259 [R-74]

HOUSE FOR SALE

■ మురమళ్ళ గాడిలంక ఈస్ట్‌వెస్ట్ కార్నర్ 6 సెంట్లలో ఫామ్‌హౌస్ అమ్మకానికి కలదు. కాకినాడ ప్రతాప్ నగర్ బ్రిడ్జి 2BHK అపార్ట్‌మెంట్ గ్రౌండ్‌ఫ్లోర్ కార్ పార్కింగ్‌తో అమ్మకము. ✆ : 89856 67211 [R-1199302]

■ RJY నేతాజీ నగర్ 11వ వీధిలో E/N 2B/R గ్రౌండ్, 1st ఫ్లోర్ 116 గజాలు ఇల్లు అమ్మకము. ✆ : 96405 33443, 98666 90041 [R-6012]

■ రాజమండ్రి బొమ్మూరులో హైవేకు ఆనుకుని జీపీఆర్ రోడ్‌లో 150 చ॥గ॥ స్థలంలో నూతనంగా నిర్మించిన G+1, 2 షాపులు కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం. ✆ : 62810 41205 [R-4648]

■ RJY, కొంతమూరు ప్రకాశంనగర్ ఎంప్లాయిస్ కాలనీ, 4th బ్రిడ్జ్ రోడ్ దగ్గర N/F, N/W కార్నర్ 150 గ॥ 2BHK కార్ పార్కింగ్ గల ఇల్లు అమ్మకం. ఫోన్: 98482 29450 H[V-2046]

SITE FOR SALE

■ Kakinada రామారావుపేట Union Bank ప్రక్కన Gowthami Apartment Block 4 లో T3 (E/F) 2 BHK (Plinth Area 700 Sq.Ft) 47 Sq yds Undivided Share స్థలంతో అమ్మకంనకు కలదు. ✆ : 63013 57363, 63021 11844 [R-1842]

■ రాజమండ్రి - దివాన్ చెరువు హైవేకి దగ్గర్లో 250 చ॥గ॥లు దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మబడును. (గజం 11,000) సెల్: 8885559808, 8885499099. S[C-785907]

PLOT FOR SALE

■ రాజమండ్రి దేవిచౌక్‌కి 200గ॥ దూరంలో పేపరు మిల్లు రోడ్డు ముత్తూట్ ఫైనాన్స్ వెనుక 280 గ॥స్థలం అమ్మకమునకు గాని డెవలప్ మెంట్‌గాని యివ్వ బడును. Contact No. ✆ : 8143407685/ 94939 40852 [R-5997]

■ ధవళేశ్వరం, ముత్యాలమ్మ నగర్‌లో 4 హౌస్ సైట్స్ మొత్తం 870 చ॥అ॥ (LRS అప్రూవల్) అపార్టుమెంట్ డెవలప్‌మెంట్‌కు లేదా మొత్తంగా గానీ విడివిడిగా అమ్మబడును. ✆ : 62811 75762, గుంటూరు [R-4643]

■ రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కి 5 కి॥మీ॥ దూరంలో బుచ్చింపేట గ్రామంలో గజం కేవలం 3,500/- మాత్రమే. సంప్రదించండి: 90590 91156. [C-1216585]

■ రాజానగరం పల్ల కడియం DTCP లే అవుట్‌లో గల స్థలం అతి తక్కువ ధరలకే అమ్మబడును. 100% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9291402666, 9848899362 [G-7446]

■ RJY బొమ్మూరు జంక్షన్‌కు 6KM దూరంలో నెలకు 50 వేలు వరకు అద్దె వచ్చు 14000 SFT షెడ్డు 3000 గజాలు స్థలం అమ్మకంనకు కలదు. 9396660652. [C-785925]

TO-LET


■ ధవళేశ్వరం మెయిన్‌రోడ్‌లో షాప్ (13 అ x 23 అ) అద్దెకు కలదు. ఫోన్ : 92904 60846 [R-5984]

■ జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ఎదురుగా హైవేకి దగ్గరలో తూర్పు ఫేసింగ్‌తో 1100 గజాల ఖాళీ స్థలం అద్దెకు కలదు. సంప్ర॥9440911309. [C-785926]

Services

■ అతి తక్కువ వడ్డీతో ఇల్లు, వ్యక్తి గత, టేక్ ఓవర్, మార్టిగేజ్ లోన్స్ కలవు. CIBIL స్కోర్ తక్కువ ఉన్న ఫైనాన్స్ ఇవ్వబడును. ఏజెంట్లు కావలెను. సంప్ర: 7997441253 [P-1167917]

BUSINESS OFFER



■ S.Foundation కంపెనీకి ప్రాతినిధ్యంవహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కల్గిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168. [T-1191473]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710 [DA-38443]

ASTROLOGY

■ ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లొమా కోర్సులు తేది.29-07-23 క్లాసులు ప్రారంభము. Ct : (1) గీతా విద్యాలయం, అమలాపురం, 94928 13554. (2) వెంకటేశ్వర నగర్ పార్క్ వద్ద రాజమండ్రి సెల్ : 99666 66659 – J. శ్రీనివాస్, www.icasindia.org [V- 7457]

Wanted

■ కాకినాడ లోకల్‌లో, డాక్టర్ గారి దగ్గర డ్రైవర్‌గా మరియు P.A.గా వర్క్ చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీషు చదవడం మరియు మాట్లాడగలిగే వ్యక్తి కావలెను. Qlf: Inter (మినిమమ్) ✆ : 86861 28941 [R-1199304]

■ Experienced, Qualified Teachers to teach All Subjects PRIMARY School Maths, PS. Sadhana High School, Tilak St., Kakinada ✆ : 98482 26333 [R-105]

■ పార్ట్‌టైం/ఫుల్‌టైం మంచి ఆదాయం వెల్‌నెస్ ఇండస్ట్రీలో వెల్‌నెస్ కోచ్‌లుగా పని చేయుటకు కావలెను. 18 సం॥లు నిండిన అందరూ అర్హులే. ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర: RJY. ✆ : 80962 25555 [R-1171852]

■ హైదరాబాద్‌లో డాక్టర్ గారి వద్ద అసిస్టెంట్ గా పనిచేయుటకు 40 సం॥ లోపు స్త్రీ అభ్యర్థి కావలెను. జీతం+వసతి, Q: ANM, MLT, or any అనుభవం ఉన్న లేకున్నా. Cont. ✆ : 90303 45231 [R-4649]

■ కాకినాడ ఇంట్లో ఉంటూ ఇంటిపని చేయుటకు 30-40 సం॥ ఆడ పనిమనిషి కావలెను. వసతి భోజనం. జీతం కలదు. సెల్ : 96038 18333. [R-1871]

■ జీతం: రూ.20,000/-, 2 వీలర్, 4 వీలర్ టెక్నికల్ ఫీల్డ్‌లో అనుభవం ఉన్న ఆఫీస్ ఇన్‌ఛార్జ్. శ్రీదేవి హోండా, అథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. ✆ : 94909 98888 [R-53]

■ రాజమండ్రి నందం గనిరాజు జంక్షన్‌లో ఇండియన్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. కాంటాక్ట్ : 98481 69562 [R-4647]

■ స్టార్ హోమ్‌కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్, ఇంటి / వంట పనికి స్త్రీ/పు కావలెను. జీతం : 16,000/- టూ 30,000/- రూ+భో ఉచితం. ఫోన్: 94904 82881, 94904 62881 [V-794678]

■ కాకినాడ, సూర్యారావుపేట డోర్స్ కంపెనీ నందు పనిచేయుటకు ఆఫీస్ బోయ్ కావలెను. టూ వీలర్ తప్పనిసరి ✆ 88826 56789 [B-227]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■ ప్రముఖ N&N ఫిట్‌నెస్ & సర్జికల్ వారి రాజమండ్రి షోరూంలో వర్క్‌చేయుటకు హెల్పర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 9052311555. [C-785913]

■ Hydలో 24 గం॥ ఇంట్లోనే ఉంటూ వంట, ఇంటి పని, బేబీ కేర్, పేషెంట్ కేర్ చేయుటకు స్త్రీలు కావలెను. వ॥ 18 to 45. జీతం : 15000-25000, భోజన వసతి ఫ్రీ ✆ 73864 44217, 96661 28467 [B-786379]

■ న్యూ బ్రాంచ్ ఆఫీస్‌లో టీం లీడర్స్, రిటైర్డ్, గృహిణులు, స్టూడెంట్స్, నిరుద్యోగులు అర్జెంటు జాయిన్. P/T: 18,500/-, F/T: 23,000/- Work with Team. 6301174077 [G-787592]

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 9676414393. [M-1221463]

■ లక్షణ హోమ్ హెల్త్‌కేర్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సులు (ANM/GSM/B.Sc) & కేర్‌టేకర్స్ కావలెను. జీతం + PF + ఉచిత హాస్టల్. సంప్ర: 73373 13349, 73373 13323 [B-344]

■ ప్రముఖ గ్లోబల్ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221346]

■ కన్సల్టెన్సీ కాదు. VIPఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికిM/Fఆయా,నర్సులు,వంట చేయువారు ,RMP& డాక్టర్స్ కావలెను. జీ:12000-35000/-, ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-422]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K ఏజెంట్ కమీషన్. 3K. Ph: 9848571888 [HA-424]

■ Required at Kovvur : 1) Diploma (Civil, Mech, EEE) 2) Certified Boiler Operator Interested Candidates may send resume by email to prasadchitta156@yahoo.in [R-1171853]

■ ఇంటర్ ఏదీ గ్రూప్ పాసైన వారికి 100% ఉద్యోగ అవకాశాలు గల జనరల్ నర్సింగ్ (GNM), DMLT, DOA (ఆప్తమాలజీ), డయాలసిస్ మొ॥ పారా మెడికల్ కోర్సుల్లో చేరివెను వెంటనే ఉద్యోగం పొందండి. కాకినాడ. ✆ : 98488 51528, 63054 71254 [R-92]

■ డెలివరీ బాయ్స్ (ఈస్ట్ గోదావరి జిల్లాలోని అన్ని మండలాలకు) కావలెను. జీతం : 13-19 వేలు, బోనస్ : 2 వేలు, మొబైల్ బిల్ : 250, పెట్రోల్ : 3.32 రూ/కి.మీ, ఇన్సెంటీవ్స్, PF + ESI కలవు. # Delhivery.com, సెల్ : 8688344059, 9052560690, 7989274184. [A-776790]

■ 17 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో రాజమండ్రి, హైదరాబాద్ మరియు విశాఖపట్టణము నుండి పని చేయుటకు మార్కెటింగ్‌లో 3 సంవత్సరాలు అనుభవం ఉండి మరియు టీమ్ మెంబర్స్ కలిగిన చీఫ్ మేనేజర్స్ కావలెను. ✆ : 94948 45263, 70936 59282 [R-6022]

■ మహర్షి సాంబమూర్తి వికలాంగ బాలికల ఆశ్రమ పాఠశాలలో డిగ్రి మరియు స్పెషల్ B.Ed., విద్యార్హత కల్గిన, అనుభవము కల్గిన మహిళా అభ్యర్థినులు ప్రధానోపాధ్యాయినిగా పనిచేయుటకు కావలెను. బయోడేటాను జూలై 30 లోగా క్రింది చిరునామాకు పంపవలెను. డో.నెం.15-7బి-2, రోటరీ బ్లడ్‌బ్యాంక్ ఎదురుగా, వెంకట రత్నపురం, కాకినాడ - 533001. సెల్ నెం.: 98483 07906; 98489 68883 msisds90@gmail.com [R-1905]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కళారాధకుడు నటరాజ రామకృష్ణ


చిన్నారుల నాట్య ప్రదర్శన


నాట్యం చేస్తున్న కవలలు సాయికుమార్, సంతోష్‌కుమార్

రాజమహేంద్రవరం సిటీ: తెలుగువారికి తమదైన ఒక ప్రత్యేక నృత్యరీతి ఉండాలని తపించిన కళారాధకుడు, కళాసాధకుడు పద్మశ్రీ నటరాజ రామకృష్ణ అని తెలంగాణ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డ్యాన్స్ డిపార్ట్‌మెంట్ ఆచార్యులు భాగవతుల సేతురామ్ అన్నారు. శనివారం స్థానిక శ్రీవేంకటేశ్వరా ఆనం కళాకేంద్రంలో కళాప్రియ నృత్య కళాక్షేత్రం, రాజమహేంద్రవరం నాట్య గురువుల సంయుక్త నిర్వహణలో నటరాజ్ రామకృష్ణ శత జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్య నాట్యాచారులకు రామకృష్ణ మార్గదర్శకంగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రసిద్ధ న్యాయవాది డాక్టర్ వల్లభనేని సజ్జని, డాక్టర్ పీవీబీ సంజీవరావు మాట్లాడుతూ సజీవ నృత్య రూపకల్పనకు పేరిణి శివతాండవం మచ్చుతునక లాంటిదన్నారు. నాట్యాచార్య ఆచంట చంద్రశేఖర్, ప్రసిద్ధ నాట్య గురువులు తాళ్లపాక సందీప్, సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ వల్లభనేని సజ్జని, ఆచార్య భాగవతుల సేతురామ్ తదితరులను ఘనంగా సత్కరించారు. పలు నృత్యనికేతన్‌ల సభ్యులు పాల్గొన్నారు.

వీనుల విందుగా వీణాకచేరీ

రాజమహేంద్రవరం రూరల్: కొంతమూరు వల్లభ గణపతి ఆలయంలో జి.రాజ్‌కౌశల్ వీణా కచేరి వీనుల విందుగా సాగింది. వంగల నరసింహాచారి మృదంగ సహకారం అందించారు.

స్వచ్ఛ సాధకులకు అవార్డులు


అవార్డు అందజేస్తున్న ఎంహెచ్‌ఓ డాక్టర్ వినూత్న

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ నగర సాధకులకు అవార్డులు ప్రదానం చేస్తున్నారు. స్వచ్ఛ స్కూల్స్, అపార్ట్‌మెంట్స్, హాస్పిటల్స్, హోటల్, మార్కెట్‌లు, ఎన్జీవోలు, షార్ట్ ఫిలింలను ఎంపిక చేసి అవార్డులను శనివారం అధికారులు అందించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ వినూత్న, శానిటరీ సూపర్‌వైజర్ ఇంద్రగంటి శ్రీనివాస్, జేఎస్ఆర్ ప్రతినిధులు అన్నమయ్య, కె.రామలింగారెడ్డి పాల్గొన్నారు.

ముఖేష్‌చంద్‌మాథుర్‌కు నివాళి


ముఖేష్‌చంద్ మాథుర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిత్‌మోహన్‌మిత్ర తదితరులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): బాలీవుడ్ గాయకుడు ముఖేష్‌చంద్ మాథుర్ జయంతి వేడుకలను జిత్ మోహన్ మిత్ర ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో శనివారం కళావేదికపై నిర్వహించారు. దీనికి గాయకుడు, ఆర్కెస్ట్రా పితామహుడు పాద జిత్ మోహన్‌మిత్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిత్‌మోహన్‌మిత్ర మాట్లాడారు. పలువురు గాయనీ గాయకులు పాటలు పాడి స్వర నీరాజనం గావించారు. వి.జగపతి, డాక్టర్ గిరజాల సోమరాజు నాయుడు, పీవీఎస్ కృష్ణారావు, అవధాని, ముద్రగడ ఏసుబాబు, బి.సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై నిరసన

ప్రకాశంనగర్: మణిపూర్‌లో జరుగుతున్న దారుణాలపై శనివారం స్థానిక శ్యామల సెంటర్‌లో సీఐటీయూ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, శ్రామిక మహిళా సంఘం, యూటీఎఫ్, ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. దాడికి గురైన మహిళలు, ఆదివాసీ మృతులకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ మణిపూర్‌లో హింసాకాండ మొదలై 79 రోజుల తర్వాత ప్రధాని మోదీ మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జరీనా షరీఫ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎస్ మూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.రాజా, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

రాజమహేంద్రవరం సిటీ: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని గార్డ్స్ ఫర్ ఆర్‌టీఐ జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక గోకవరం బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సంస్థ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆకుల విజయభారతి, మరుకుర్తి రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న కారు

రాజమహేంద్రవరం రూరల్: ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. రాజమహేంద్రవరం పీఅండ్‌టీ కాలనీకి చెందిన డ్రైవర్ తోరాటి సుబ్బారావు మల్లిసాలకు చెందిన బొట్టం శ్రీనును ఆటోలో ఎక్కించుకుని కంబాలచెరువు సెంటర్ వైపునకు వెళుతున్నాడు. ఆ సమయంలో స్థానిక ముగ్గపేట సెంటర్ లూథరన్ చర్చి సమీపంలో కారు అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొంది. కారులోని బెలూన్లు ఓపెన్ కావడంతో డ్రైవర్ గాయాలతో బయట పడ్డాడు. ఆటో డ్రైవర్ తోరాటి సుబ్బారావు, పాసింజర్ బొట్టం శ్రీనులకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు వన్ టౌన్ ఎస్సై వెంకయ్య కేసు నమోదు చేశారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు


ఆవ రోడ్డులో పొలాల్లోకి దూసుకు వెళ్లిన కారు

రాజమహేంద్రవరం రూరల్: కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకువెళ్లిన ఘటన తూర్పు రైల్వేస్టేషన్ ఆవరోడ్డులో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్యారేజ్‌కు చెందిన మెకానిక్ కియా కారును సర్వీసింగ్ నిమిత్తం బాలాజీపేట వైపు నుంచి ఆవరోడ్ మీదుగా తాడితోట సెంటర్ వైపునకు తీసుకు వెళ్తున్నాడు. ఆవ రోడ్‌లో టీ టైం సమీపంలోకి వచ్చేసరికి కారు అదుపుతప్పి పక్కనే ఉన్న తుప్పల్లోంచి పొలాల్లోకి దూసుకువెళ్లి బోల్తా పడింది. మెకానిక్‌కు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అలా కాకుండా రోడ్డుపైకి దూసుకు వెళ్తే భారీ ప్రమాదం చోటుచేసుకోవడంతో పాటు ప్రాణహాని జరిగేదని వాపోతున్నారు. ఈ సంఘటనపై ఎటువంటి కేసు నమోదు కాలేదు.

హరిత విప్లవానికి శ్రీకారం

ఒక్కరోజే 3 వేల మొక్కలు నాటిన ఎంపీ, వైఎస్సార్ సీపీ నేతలు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం నగరంలో హరిత విప్లవంలో భాగంగా మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. దీనికి వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్‌రామ్ శనివారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నగరంలో జాతీయ రహదారికి ఇరువైపులా సుమారు 15 నుంచి 20 అడుగుల పొడవున్న టబెబుయా రోసియా చెరీ బ్లోసమ్ మొక్కలు 3 వేల వరకూ నాటారు. ఈ మొక్కల పుష్పాలు పింక్ కలర్‌లో ఉంటాయి. వీటిని ప్రత్యేక శ్రద్ధతో సంరక్షించేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులను ఒక టీమ్‌గా ఎంపీ భరత్‌రామ్ ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ రహదారి అధికారులతో పాటు ఒప్పంద కార్మికులను నియమించారు. లాలాచెరువు నుంచి ఏవీ అప్పారావు జంక్షన్, జేఎన్ రోడ్డు జంక్షన్, హుకుంపేట జంక్షన్, బొమ్మూరు, వేమగిరి జంక్షన్ల వరకూ ఈ మొక్కలను నాటారు. ఎంపీ మార్గాని భరత్‌రామ్, రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి పర్యవేక్షణలో వైఎస్సార్ సీపీ శ్రేణులు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పీడీ డి.సురేంద్రనాథ్, సేఫ్ వే కన్సెషన్స్ ఆర్వో కె.హరికృష్ణ, ప్రాజెక్టు మేనేజర్ కె.బాలసుబ్రహ్మణ్యం, కడియం ఏవీ నర్సరీ రైతు ఎ.వెంకటేష్, మాజీ కార్పొరేటర్ గూడూరి రాధిక, గుర్రం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.


మోరంపూడి జాతీయ రహదారి పక్కన మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎంపీ మార్గాని భరత్‌రామ్, గూడూరి శ్రీనివాస్

పేదల బాగు కోసమే ప్రతి ఆలోచన

- సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో సంక్షేమం
- రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్

కడియం: పేదల బాగు కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఆలోచన ఉంటుందని వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్, ఏపీ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. శనివారం దామిరెడ్డిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు చెప్పిన ప్రతి సమస్యకు సీఎం జగన్ పరిష్కారం చూపారన్నారు. ప్రభుత్వ సేవలు, ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా నేరుగా ప్రభుత్వాధికారులనే ప్రజల వద్దకు తీసుకు వచ్చారన్నారు. గ్రామాల్లోనే సంబంధిత సేవలను అందిస్తున్నారని చందన వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దామిరెడ్డిపల్లి ప్రధాన రహదారిని రూ. 8 లక్షలతో నిర్మిస్తామని, ఇది టెండర్ దశలో ఉందన్నారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చందన తెలిపారు. ప్రాథమిక పాఠశాల మీదుగా 11 కేవీ విద్యుత్ తీగలు వెళ్లాయని, వాటిని పక్కకు తొలగించేందుకు సహకరించాలని చందన దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన ఆయా పనులు పూర్తి చేయిస్తానని చందన అన్నారు. 1,480 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తర్వాత అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీడీఓ కె.రత్నకుమారి, జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, ఉప సర్పంచ్ ముద్రగడ జెమి, ఎంపీటీసీ విత్తనాల సాయి, మాజీ సర్పంచ్ ముద్రగడ ప్రసాద్, ఎంపీటీసీ మాజీ సభ్యులు రంపం గోపాలకృష్ణ, బుడ్డిగ వీరవెంకట్రావుగౌడ్, నాయకులు ధర్మాసనం వీరభద్రరావు, అన్నందేవుల శంకరం తదితరులు పాల్గొన్నారు.


దామిరెడ్డిపల్లిలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ తదితరులు

ప్రహరీ పనులకు శంకుస్థాపన


ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు

కడియం: కడియపులంక ఉన్నత పాఠశాల ప్రహరీ పనులను రూ.9 లక్షలతో తమ ట్రస్టు ద్వారా చేపట్టేందుకు దివంగత నర్సరీ రంగ ప్రముఖుడు పల్ల వెంకన్న కుమారులు ముందుకు వచ్చారు. ఈ పనులను శనివారం డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు ప్రారంభించారు. విద్యాభివృద్ధికి పల్ల వెంకన్న చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. స్కూల్‌లో పాఠశాల గదుల నిర్మాణం, మొక్కలు నాటడం, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు తదితర సేవా కార్యక్రమాలను పల్ల వెంకన్న ట్రస్టు ద్వారా చేపడుతున్న వెంకన్న కుమారులు సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, గణపతిలను వీర్రాజు అభినందించారు. ఇన్‌చార్జి సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, సొసైటీ త్రీమెన్ కమిటీ చైర్మన్ తిరుమలశెట్టి శ్రీనివాసు, నాయకులు మార్గాని సత్యనారాయణ, మార్గాని ఏడుకొండలు, అంజి, పాటంశెట్టి శ్రీనివాస చక్రవర్తి, ఈలి బేబి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ గొప్పది


బి.రాజు

ప్రకాశంనగర్: మహిళా వలంటీర్లను కించపరిచే విధంగా మాట్లాడిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై కేసు నమోదు చేయాలని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ కార్యదర్శి బి.రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారాహి యాత్ర చేస్తున్న పవన్‌కళ్యాణ్, యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ దొందూ దొందే అన్నట్లుగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం తన ఇంట్లో దీక్ష చేస్తున్న సమయంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం పోలీసులను పంపించి ముద్రగడ కుటుంబంలోని మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినప్పుడు పవన్‌కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా ధ్రువపత్రాలు అందిస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయ వ్యవస్థపై ముస్సోరీలోని ఐఏఎస్ శిక్షణలో పాఠ్యాంశంగా చేర్చారని, ఇంత గొప్ప వ్యవస్థపై బురదజల్లడం మానుకోవాలని హితవు పలికారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు


కడియంలో చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ శివశంకర్

కడియం: బంగారు కొండ కార్యక్రమంలో భాగంగా మండలంలో బలహీనంగా ఉన్న 45 మంది చిన్నారులను గుర్తించారు. వీరికి శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ శివశంకర్ వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ మాట్లాడుతూ వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది చెప్పే సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. తద్వారా చిన్నారుల ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. శిబిరానికి అవసరమైన మందులను వెలుగుబంటి రామచంద్రరావు ట్రస్ట్ ద్వారా అందిస్తానని ఎంపీపీ తెలిపారు. మండల ప్రత్యేకాధికారి వి.రాధాకృష్ణ, డాక్టర్ మణిజ్యోత్స్న, ఎంఈవో లజపతిరాయ్, ఏవో కె.చంద్రరావు, ఏసీడీపీవో కనకవల్లి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళలో అమ్మను చూడాలి


మాట్లాడుతున్న అడ్వకేట్ పద్మావతి

రాజమహేంద్రవరం రూరల్: సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుని, మంచి వైపు సాగాలని అడ్వకేట్ పద్మావతి అన్నారు. నగరంలోని సత్యసాయి గురుకులంలో కౌమార దశలో యువత అనే అంశంపై శనివారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న తప్పులకు అవగాహన రాహిత్యమే ప్రధాన కారణమన్నారు. యువత భవిష్యత్తులో జరిగే అనర్థాలను గుర్తించకపోవడంతో ప్రలోభాలకు లొంగుతున్నారన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్లు ప్రతి మహిళలోనూ అమ్మను చూడాలని అన్నారు. మంచి, చెడులపై విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. గురుకులం కరస్పాండెంట్ ఎ.శ్యాంసుందర్, ప్రిన్సిపల్ కె.గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో డిజిటల్ విద్య


కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మాజీ ఫ్లోర్‌లీడర్ మురళీధర్

ప్రకాశంనగర్: ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వైఎస్సార్ సీపీ మాజీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గుత్తుల మురళీధర్ అన్నారు. శనివారం స్థానిక లాలాచెరువు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో ప్రభుత్వం సమకూర్చిన 15 ఇంటిగ్రేటెడ్ ఫ్లాట్ ప్యానెల్స్, 3 స్మార్ట్ టీవీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని కొనియాడారు. టీడీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారని, జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర విద్యావ్యవస్థలో సువర్ణాధ్యాయం నడుస్తుందని అన్నారు. నాడు-నేడు నిధులతో నిర్మిస్తున్న లైబ్రరీ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పెడుతున్న ఆహారాన్ని, విద్యా కానుక కిట్లను పరిశీలించారు.

పుస్తకాల పంపిణీపై ప్రత్యేక దృష్టి

ప్రకాశంనగర్: పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల పంపిణీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బి.దిలీప్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక వీరభద్రపురంలోని నగరపాలక సంస్థ టౌన్ ఉన్నత పాఠశాలలో రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. హెచ్ఎం రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.